ప్రజాశక్తి

బుధవారం 2 ఏప్రిల్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

రేషన్ మాఫియాపై ఉదాశీనత

- ఎమ్‌డియు వాహనాల నుంచి తరలిపోతున్న బియ్యం
- ఫిర్యాదు చేసి పట్టించినా పట్టించుకోని యంత్రాంగం
- గతం కంటే తగ్గిందని ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రభుత్వం మారడమే తప్ప వివిధ రకాల వ్యవస్థల్లో ఎటువంటి మార్పులు రావడం లేదు. గత ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వం రేషన్ మాఫియా బియ్యంను యథేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నా పట్టించుకునే వారేలేరు. ఎవరైనా ఫిర్యాదు చేసి అక్రమాలను బయట పెట్టి అధికారులకు సమాచారం అందించినా మొక్కుబడి తనిఖీల్లో కాలయాపన చేస్తున్నారు. కేసులు నమోదు కావడం లేదు. 2019 నుంచి 2024 వరకు జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారంలో కీలక భూమిక పోషించిన వారే ఇప్పుడూ చక్రం తిప్పుతున్నారు. అప్పట్లో వైసిపి వారికి మామూళ్లు ఇచ్చారు. ఇప్పుడు అదే మామూళ్లు టిడిపి వారికి ఇస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి.

గుంటూరులో ఎమ్‌డియు వాహనాల ద్వారా ఇతర వాహనాలకు బియ్యం బస్తాలను మళ్లించేందుకు నగరంలో పలు స్థావరాలను ఎంపిక చేసుకున్నారు. ఈ ప్రాంతాల నుంచి ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 20వ తేదీ మధ్య రహస్యంగా బియ్యం తరలిపోతున్నాయి. నిత్యావసర సరుకులు అందించే రేషన్ వాహనాల (ఎమ్‌డియు) వాహనదారులను గుప్పిట్లో పెట్టుకున్న మాఫియా ఏ వాహనం ఎక్కడికి పోవాలో నిర్ధేశిస్తున్నారు. ఎమ్‌డియు వాహనాల్లో వెళ్తున్న బియ్యం ప్రజల కోసం తీసుకువెళ్తున్నారన్న భావనతో పోలీసులు, ఇతర శాఖల అధికారులు పట్టించుకోవడం లేదు. కానీ ఈ వాహనాల నుంచి ఇతర వాహనాల్లోకి బియ్యం ఎక్కించి అక్కడ నుంచి రహస్య స్థావరాల ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఈ విషయంలో వాహనదారులపై ఏ శాఖ అధికారులు నిఘా పెట్టడం లేదు. వారిని చూసి చూడనట్టు వదిలివేస్తున్నారు. ఇటీవల రాజేంద్ర నగర్ ప్రాంతంలో టిడిపి కార్పొరేటర్ భర్త స్వయంగా ఫిర్యాదు చేసి వాహనాన్ని పట్టించినా పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకోలేదని తెలిసింది.

రేషన్ బియ్యం అక్రమ ▶ 2లో

18 నెలల్లో శంకర్ విలాస్ బ్రిడ్జి పూర్తి

- త్వరలో కాంట్రాక్టు సంస్థకు పనుల అప్పగింత
- డిజైన్ మార్పు లేదు - ఆర్‌యూబి ఇప్పట్లో ఉండదు
- ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం శంకర్ విలాస్ ఆర్‌వోబి పనులను త్వరలో చేపడతామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనవాసమూర్తితో కలిసి మంగళవారం సాయంత్రం ఆమె కలెక్టరేట్‌లో విలేకర్లతో మాట్లాడారు. బ్రిడ్జి నిర్మాణంపై ప్రజల్లో అపోహలు, భయాలను పొగొట్టేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ బ్రిడ్జిని 18 నెలల్లో పూర్తి చేసేందుకు కాంట్రాక్టు సంస్థకు దిశానిర్ధేశం చేశామని, ప్రస్తుతం ఉన్న పాత బ్రిడ్జి మరో ఆరు నెలల పాటు కొనసాగుతుందని, పూర్తి స్థాయిలో పనులు ప్రారంభమైన తర్వాతే బ్రిడ్జిని పడగొడతామని చెప్పారు. పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జిని 18 నెలల్లో పూర్తిచేస్తామని ట్రాఫిక్ ఇబ్బందులు ఏడాది పాటు ఉంటాయన్నారు. ఎసి కళాశాల సమీపంలోని మహిళా కళాశాల జంక్షన్ నుంచి అరండల్‌పేట 9వ లైను వరకు నాలుగు లైన్ల రహదారి డివైడర్, ఫుట్‌పాత్‌లతో కలపి 21.550 మీటర్ల వెడల్పుతో 930 మీటర్ల పొడవుతో బ్రిడ్జి నిర్మాణం ఉంటుందని, బ్రిడ్జి కింద అరండల్‌పేట 4వ లైను వద్ద 18 మీటర్లు వెడల్పుతోను, అరండల్‌పేట 5వ లైను వద్ద, జిజిహెచ్ వద్ద 14 మీటర్లు వెడల్పుతో అండర్ పాస్‌లను ఏర్పాటు చేస్తామని ▶ 2లో

బస్సును కాజేసి.. కూలీలను ఢీకొట్టి..

ప్రజాశక్తి - మేడికొండూరు, సత్తెనపల్లి రూరల్

గాయపడ్డ కూలీలు.. పట్టుబడిన నిందితుడు

దొంగలించిన కళాశాల బస్సుతో వలస కూలీల ఆటోను ఢీకొట్టగా ఎనిమిది మందికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని సత్తనపల్లి రోడ్డు హరియాలి పెట్రోల్ బంకు సమీపంలో మంగళవారం జరిగింది. వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కడియం గ్రామానికి చెందిన పోనుబోయిన నాగేశ్వరరావు క్రోసూరు మండలం నాగావరంలో ఉన్న బందువును కలిసేందుకు వచ్చాడు. రాజమండ్రి నుండి వాహనాలను లిఫ్ట్ అడుగుతూ పేరేచర్లకు చేరుకున్న అతనికి అక్కడి నుండి నాగవరం వెళ్లడానికి ఎవరూ లిఫ్ట్ ఇవ్వలేదు. ఈ క్రమంలో విశదల అడ్డరోడ్డు వద్ద గల ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ ▶ 2లో

ఇందిరానగర్ కాలనీలో మిన్నంటిన రోదనలు

ప్రజాశక్తి - తెనాలి

చిన్నారుల మృతదేహాలు, మృతులు రవీంద్ర మోహన్‌బాబు, గిడుగు అరుణ(ఫైల్)

ఒకే కుటుంబంలో నలుగురి మృతి పట్టణంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మనుమడి నామకరణం కోసం మోపిదేవి వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గిడుగు రవీంద్ర మోహన్ బాబు (55), అతని భార్య గిడుగు అరుణ (50), వారి మనుమరాలు సాత్విక (6), మూడు నెలల మనవడు కూడా సోమవారం మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. మృతదేహాలు మంగళవారం తెనాలిలోని చెంచుపేట ఇందిరా నగర్ కాలనీలో నివాసానికి చేరుకున్నాయి. దీంతో ఒక్కసారిగా కాలనీలో విషాదం చోటుచేసుకుంది. మృతదేహాలను చూసేందుకు పెద్ద ఎత్తున బంధు మిత్రులతోపాటు కాలనీ వాసులు తరలివచ్చారు. ఎంతో కలివిడిగా ఉండే వారి ▶ 2లో

కలెక్టరేట్ ఎదుట నేడు ఫ్యాప్టో నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల సమస్యలపై నేడు కలెక్టరేట్ వద్ద సాయంత్రం 3 గంటలకు నిర్వహిస్తున్న నిరసనలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ కె.నరసింహారావు పిలుపిచ్చారు. మంగళవాంర జరిగిన ఫ్యాప్టో సమావేశంలో నరసింహారావు మాట్లాడుతూ 12వ పిఆర్సీ కమిటీ ఏర్పాటు చేయాలని, 30శాతం ఐఆర్ మంజూరు చేయాలని, మిగిలి ఉన్న ఆర్థిక బకాయిలు జడ్పిపిఎఫ్ లోన్స్, ఏపీజిఎల్ఐ క్లోజర్స్, సరెండర్ లీవ్‌లు విడుదల చేయాలని, సిపిఎస్, జిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కారుణ్య నియమకాలు వెంటనే పూర్తి చేయాలని, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీమ్ వర్తింపజేయాలని తదితర డిమాండ్లతో జరిగే నిరసనలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో ఫ్యాప్టో జిల్లా సెక్రెటరీ జనరల్ కె.వీరాంజనేయులు, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ యు.రాజశేఖర్‌రావు, డి.కె.సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.వేళాంగిణిరాజు, పి.ప్రసాద్, నాయకులు ఎం.సాంబశివరావు, సుబ్బారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిఎంసి ఎదుట కార్మికుల నిరసన

60 ఏళ్లు నిండినవారి కుటుంబీకుల్ని పనిలోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థలో ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 60 ఏళ్లు నిండిన కార్మికుల కుటుంబ సభ్యుల స్థానంలో వారి కుటుంబ సభ్యుల్ని పనిలోకి తీసుకోవాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు కోరారు. మంగళవారం జిఎంసి ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండాయని 103 మంది పారిశుధ్య కార్మికుల్ని, 39 మంది ఇంజినీరింగ్ కార్మికులను రిటైర్ చేశారని, రైటైర్ చేసిన కార్మికుల కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకొని వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. 20-25 ఏళ్లుగా పని చేసిన కార్మికులను రిటైర్మెంట్ బెన్ఫిట్స్ లేకుండానే ఇంటికి పంపిస్తున్నారని, దీంతో ఆ కుటుంబాలు ఇబ్బందులు ▶ 2లో

ఒకేచోట పని.. వేర్వేరుగా కూలి..

వ్యవసాయ కార్మిక సంఘం ఎదుట ఉపాధి హామీ కూలీల ఆవేదన

ప్రజాశక్తి - వినుకొండ

ఒకే గ్రూపు ఒకే చోట పని చేస్తున్నాం కూలి మాత్రం వేర్వేరుగా వస్తోందని ఉపాధి హామీ కూలీలు వాపోయారు. రూ.300 కూలి అంటున్నా రూ.200-250కు మించి రావడం లేదని చెబుతున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బైక్ యాత్ర చేపట్టగా నరసరావుపేట మండలంలో ప్రారంభమైన యాత్ర శావల్యాపురం, నూజెండ్ల, వినుకొండ మండలాల్లోని పలు ప్రాంతాల్లో పని ప్రదేశాలను సందర్శించింది. ఈ సందర్భంగా ▶ 2లో

60 ఏళ్లు నిండినవారి కుటుంబీకుల్ని పనిలోకి తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కోవలసి వస్తుందని చెప్పారు. ఎవ్వరూ చేయలేని పని మున్సిపల్ కార్మికులు చేస్తున్నారని, వారు చేసే పనిని దృష్టిలో పెట్టుకొని మానవతా దృక్పథంతో వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో ఇలానే రిటైర్ చేసిన వారి కుటుంబ సభ్యులను తీసుకున్నారని గుర్తు చేశారు. కమిషనర్ స్పందిస్తూ మరణించిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకునేందుకు ఉన్నతాధికారులకు నివేదించానని, రిటైర్ అయిన వారి విషయంలో ప్రభుత్వ ఆదేశాలు లేనందున వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవటం కుదరని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు, నాయకులు కాళంగి భాగ్యరాజు, భ్రమరాంబ, మంత్రి నాగేశ్వరరావు, తమ్మిశెట్టి రాంబాబు, అక్కమ్మ, అంజమ్మ, చిన్నబాబు, వేముల లక్ష్మి, పాల్గొన్నారు.

ఒకేచోట పని.. వేర్వేరుగా కూలి..

(మొదటి పేజీ తరువాయి)

సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ఏడు వారాల బకాయిలున్నాయని చెప్పారు. వాటిని విడుదల చేయడంతోపాటు పని కల్పనలో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. వేసవి నేపథ్యంలో మజ్జిగ, తాగునీరు అందించాలని, పనిముట్ల అలవెన్స్ ఇవ్వాలని, ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ అందుబాటులో ఉంచాలని కోరారు. వంద రోజులు పూర్తయిన కుటుంబాలకు మరొక 50 రోజులు పని కల్పించాలని కోరారు. సంఘం అధ్యక్షులు కె.రోశయ్య మాట్లాడుతూ కూలీల సమస్యలపై సంఘం నిర్వహించే పోరాటాల్లో కూలీలంతా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.నాగేశ్వరరావు, జె.భగత్‌సింగ్, పి.ఆశీర్వాదం పాల్గొన్నారు.

బస్సును కాజేసి.. కూలీలను ఢీకొట్టి..

(మొదటి పేజీ తరువాయి)

కళాశాల బస్సును మరమ్మతు చేయించుకుని తెస్తూ డ్రైవర్ పేరేచర్ల-సత్తెనపల్లి రోడ్డులోని సాయిబాబా గుడి వద్ద బస్సును ఆపారు. ట్యాబ్‌లెట్ల కోసం క్లీనర్‌తో కలిసి మెడికల్ షాపునకు వెళ్లడగా ఇది గమనించిన నాగేశ్వరరావు... ఆ బస్సును తస్కరించి వేగంగా మేడికొండూరు వైపు వెళ్లాడు. గమనించిన బస్సు డ్రైవరు, క్లీనర్ మరో ద్విచక్ర వాహనం మీద బస్సును వెంబడించారు. ఈ క్రమంలో బస్సు పెట్రోల్ బంక్ సమీపంలో మేడికొండూరు వైపు వెళుతున్న వలస కూలీల ఆటోను ఢీకొట్టింది. అయినా ఆగకుండా మేడికొండూరు వైపు దూసుకెళ్లింది. ప్రమాదానికి గురైన ఆటోలోని బాపట్ల జిల్లా చుండూరు మండలం మోదుకూరుకు చెందిన వలస కూలీలు 8 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిలో తుపాకుల జయమ్మ, సుబ్బారావు, మాణిక్యమ్మ, లక్ష్మీనారాయణ, ఆటో డ్రైవర్ ఎలవర్తి భాస్కరరావు ఉన్నారు. క్షతగాత్రులను 108 ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా కాలుజీకి చెందిన యాజమాన్యం 100కు ఫోన్ చేయడంతో సత్తెనపల్లి రూరల్ పోలీసులు అప్రమత్తమయ్యారు. లయోలా కళాశాలలో సిబ్బంది సహాకారంతో బస్సును నిలువరించి నిందితుడు నాగేశ్వరరావును అదుపులోకి తీసుకుని మేడికొండూరు పోలీసులకు అప్పగించారు. బస్సు డ్రైవర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

విజ్ఞాన్స్ ఫార్మసీ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నారాకోడూరులోని సిఎంఎస్ చిల్డ్రన్ హోమ్‌లో ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు మాట్లాడుతూ సిఎంఎస్ చిల్డ్రన్ హోమ్‌లో మొక్కలు నాటడంతోపాటు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, పుస్తకాలు, టవళ్లు, ఇతర విద్యా సామగ్రిని అందజేసామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు - రేపటి నుండి మూల్యాంకనం

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో పదో తరగతి పరీక్షలు విజయవంతంగా ముగిశాయి.మంగళవారం చివరి రోజు 27,372 మందికిగాను 27,222 మంది హాజరయ్యారు. మార్చి 17 నుండి ప్రారంభమైన అయిన పరీక్షలు ఏప్రిల్ 1తో ముగిశాయి. పరీక్షల నిర్వహణకు సహకరించిన రెవెన్యూ, పోలీసు, మెడికల్, విద్యుత్, పోస్టర్, ఆర్టీసి శాఖల అధికారులకు డిఇఒ సి.వి.రేణుక ధన్యవాదాలు తెలిపారు. పరీక్షలు ముగియటంతో స్థానిక స్టాల్ గరల్స్ హైస్కూల్లో జవాబు పత్రాల మూల్యాంకనానికి ఏర్పాట్లు చేపట్టారు. ఏప్రిల్ 3 ప్రారంభించి 9వ తేదీలోగా మూల్యాంకనం పూర్తి చేయనున్నారు. జిల్లా 1.80 లక్షల జవాబు పత్రాలు వచ్చాయి. మూల్యాంకనం కోసం అసిస్టెంట్ ఎగ్జామినర్లు, చీఫ్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్స్ వంటి వివిధ రకాల విధుల కోసం 643 మంది ఉపాధ్యాయుల్ని నియమించినట్లు డిఇఒ తెలిపారు. నియమితులైన ఉపాధ్యాయులందరికీ నియామక ఉత్తర్వులు వెళ్లాయని, వారంతా సకాలంలో విధుల్లో పాల్గొనాలని కోరారు. అలాగే దూర విద్య ఇంటర్ మూల్యాంకనం కూడా గుంటూరులోనే చేపట్టనున్నారు.

ప్రజాశక్తి - తెనాలి

గత నెల 17 నుంచి ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. ప్రభుత్వం ప్రకటించిన ముందస్తు ప్రణాళిక ప్రకారం మార్చి 31తో పరీక్షలు ముగియాల్సి ఉన్నా మార్చి 31 రంజాన్ పండుగ కావడంతో ఆ ఆరోజు నిర్వహించాల్సిన సోషల్ స్టడీస్ పరీక్షను మంగళవారానికి వాయిదా వేశారు. చివరి రోజు పరీక్ష హాల్ నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు కేరింతలు కొడుతూ వెళ్లారు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల వాహనాలలో పరీక్షకు వచ్చిన విద్యార్థులు తిరిగి వెళ్లే క్రమంలో బస్సులోనే పాటలు పాడుతూ డాన్సులు చేస్తూ సందడి చేశారు. పరీక్షల నిర్వహణపై రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం షేక్ మౌలాభి మాట్లాడుతూ తమ పాఠశాల పరీక్ష కేంద్రంలో 240 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, వారికి పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. మంచి ఫలితాలను అంచనా వేస్తున్నామన్నారు.

తెనాలిలో పరీక్షా కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

రేషన్ మాఫియాపై ఉదాశీనత

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారం చేస్తున్న వారు తాము అధికార పార్టీ నాయకులకు, జిల్లా అధికారులకు నెలవారీ మామూళ్లు ఇస్తున్నామని మమ్మల్ని ఎవ్వరూ ఏవ్వరూ ఏమి చేయలేరని చెబుతున్నారు. నగరంలో కొంత మందికి బినామీల పేరున, డ్వాక్రా మహిళల పేరున 10 నుంచి 20 డిపోలు ఉండటం వల్ల వీటి పరిధిలో రేషన్ బియ్యం పూర్తిస్థాయిలోదారి మళ్లుతున్నాయి. రేషన్ వాహనాల నుంచి బియ్యం బదులు సొమ్ములు ఇస్తున్నారు. వినియోగదారుల వద్ద భయోమెట్రిక్ తీసుకుని తరువాత కిలోకు రూ.10 నుంచి రూ.12 వరకు చెల్లిస్తున్నారు. వాహనదారులు తమ పరిధిలో ఉన్న కార్డులకు దాదాపు 100 బస్తాలు సరఫరా చేయాల్సిఉంటే కేవలం ఐదారు బస్తాలు తీసుకువచ్చి సొమ్ములు ఇచ్చేసి బియ్యం ఇచ్చినట్టుగా వివరాలు నమోదు చేస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఎటువంటి చర్యలు లేవు. జిల్లా ఉన్నతాధికారులు ఎవ్వరూ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన దాఖలాలు లేవు. కొన్ని సందర్భాలలో తనిఖీ సమాచారాన్ని ముందే ఇచ్చి మొక్కుబడిగా తనిఖీ చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నారు. అప్పట్లో వైసిపి ప్రజా ప్రతినిధులకు ముడుపులు ఇస్తే ఇప్పుడు టిడిపి ప్రజా ప్రతినిధులు లేదా వారి అనుచరులకు ముడుపులు ఇస్తున్నామని రేషన్ అక్రమార్కులు చెబుతున్నారు. అక్రమాలు నిరోధిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు మరింత రెట్టింపు ఉత్సాహంతో వీటిని ప్రోత్సహిస్తుందనే విమర్శలు లేకపోలేదు. రేషన్ మాఫియా దారులపై పీడీ యాక్టు పెడతామని గతంలోనే పోలీసు ఉన్నతాధికారులు చేసిన ప్రకటన మాటలకే పరిమితమైంది.

ఇందిరానగర్ కాలనీలో మిన్నంటిన రోదనలు

(మొదటి పేజీ తరువాయి)

జ్ఞాపకాలను ఆ ప్రాంతవాసులు నెమరు వేసుకుంటూ విలపించారు. అశ్రునయనాల మధ్య అంత్యక్రియలను మంగళవారం సాయంత్రం పూర్తయ్యాయి. కాగా కుమారుడు గిడుగు సందీప్, కోడలు పల్లవి విజయవాడ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

రోడ్డు ప్రమాదంపై మంత్రుల దిగ్భ్రాంతి

నలుగురు మృతిపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందీప్, పల్లవి ఆరోగ్యంపై ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారని, కుటుంబ సభ్యులకు అన్ని విధాల ప్రభుత్వపరంగా అండగా ఉంటామని భరోసా కల్పించినట్లు మంత్రి మనోహర్ ఒఎస్‌డి ఏసురత్నం తెలిపారు.

మధురైకు సిపిఎం శ్రేణులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి: తమిళనాడులోని మధురైలో జరుగుతున్న సిపిఎం ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మహాసభలో సందర్భంగా ఈనెల 6న మధురైలో జరిగే బహిరంగ సభకు సత్తెనపల్లి నుండి బయలుదేరిన బస్సు యాత్రను మంగళవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ రాజకీయాలలో సిపిఎం కు ఒక ప్రత్యేకమైన స్థానం ఉన్నదని కార్మిక రాజ్య స్థాపన ధ్యేయంగా పనిచేస్తున్నదని అన్నారు. మిగతా రాజకీయ పార్టీల వలే అధికారం కోసం పదవుల కోసం కాకుండా దేశం కోసం కష్టజీవుల కోసం సిపిఎం పార్టీ పనిచేస్తుందని అన్నారు. నేడు దేశంలో కార్పొరేట్ శక్తులు, మతోన్మాద శక్తులు ఏకమై ప్రజా సంపదను దోచుకుని దాచుకుంటున్నారని అన్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపుతూ ఈనెల 2 నుండి 6 వరకు తమిళనాడులోని మధురైలో సిపిఎం ఆల్ ఇండియా మహాసభలు జరుగుతున్నాయని అన్నారు.

18 నెలల్లో శంకర్ విలాస్ బ్రిడ్జి పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. బ్రిడ్జి విస్తరణకు సమీపంలోని 134 భవనాలలో కొంత స్థలం సేకరిస్తామని తెలిపారు. గత 28న టెండర్లను ఓపెన్ చేయగా ఇద్దరు నిర్మాణ దారులు ముందుకు వచ్చారని, వీరిలో తక్కువగా కోట్ చేసిన బిల్డర్‌కు త్వరలో పనులు అప్పగిస్తామని తెలిపారు. శంకర్ విలాస్ వద్ద ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించి కొంత మంది అనేక సందేహాలు తెలుపుతున్నారని ముందు ఆర్‌యూబి నిర్మించి ఆర్‌వోబి నిర్మించాలన్న ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని అన్నారు. ప్రస్తుతం ఉన్న రద్దీకి ఆరు లైన్ల ఆర్వోబీ నిర్మించాల్సి ఉందని, కాని భూసేకరణ వలన భవన యజమానులకు నష్టం జరుగుతుందన్న ఉద్దేశ్యంతో నాలుగు లైన్లు మాత్రమే నిర్మిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో అవసరమైతే శంకర్ విలాస్ ఆర్వోబీ వద్ద ఆర్ యూ బీ నిర్మించేందుకునేలా నూతన బ్రిడ్జ్ డిజైన్లు రూపొందించినట్లు చెప్పారు.

నగరపాలక సంస్థ మాస్టర్ ప్లాన్ ప్రకారం 120 విస్తీర్ణం ప్రతిపాదిత రైట్ ఆఫ్ వే ఆధారంగా బ్రిడ్జికి ఇరువైపుల సర్వీస్ రోడ్లు 23 అడుగుల వెడల్పుతో నిర్మిస్తామన్నారు. హిందూ కళాశాల సర్కిల్ వరకు బ్రిడ్జ్ నిర్మించటం వలన అక్కడ 100 మీటర్ల వ్యాసార్థంతో ఒక రోటరీని నిర్మించాల్సి ఉంటుందని, దీనికి చాలా భూ సేకరణ అవసరమవుతుందని, లేకపోతే హిందూ కళాశాల జంక్షన్ వద్ద తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. రైళ్ల రాకపోకలు, రైల్వే విద్యుత్ తీగల భద్రత, రైల్వే శాఖ ప్రమాణాల దష్ట్య రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఎత్తు 9 మీటర్లు డిజైన్ చేశారని, బ్రిడ్జి వాలు (స్లోప్) సైతం జాతీయ రహదారి నిబంధనల ప్రకారమే వాహనాల ప్రయాణానికి అనుకూలంగా డిజైన్ చేశారని తెలిపారు. ఆర్వోబీ నిర్మాణానికి సేకరించి భూములకు పరిహారం భూసేకరణ చట్టం ద్వారా కాకుండా టీడీఆర్ బాండ్ల వలనే భవన యజమానులకు ప్రయోజనమన్నారు. పట్టణాల్లో భూసేకరణ చట్టం ద్వారా కేవలం ప్రస్తుత భూమి విలువకు అదనంగా 100 శాతం మాత్రమే పరిహారం ఇవ్వటానికి నిబంధనలు వర్తిస్తాయని, ఇతర ప్రాంతాల్లో భూసేకరణకు చెల్లించినట్లు రెండు, మూడు రెట్లు అదనంగా ఇవ్వటం కుదరదని చెప్పారు. టీడీఆర్ బాండ్లు ఇవ్వటం ద్వారా భవన యజమానులు వారి భవనాలను అభివద్ధి చేసుకోవటానికి, టీడీఆర్ బాండ్లు ఇతరులకు అమ్ముకోవటం ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై నగరపాలక సంస్థ కమిషనర్ ఇటీవల భవన యజమానులతో సమావేశం నిర్వహించి వివరించటం వల్ల కోర్టుకు వెళ్లిన ఆరుగురు తిరిగి వచ్చి అంగీకార పత్రం ఇచ్చారని, మరో ఆరుగురు అంగీకార పత్రం ఇవ్వటానికి సంసిద్ధత వ్యక్తం చేశారని తెలిపారు. శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి కాంట్రక్టర్‌కు 18 నెలలు గడువు విధించామని, పనులు ప్రారంభించిన ఐదు నుంచి ఆరు నెలలు వరకు బ్రిడ్జిపై రాకపోకలకు ఇబ్బంది ఉండదని, తరువాత మాత్రమే వాహనాల రాకపోకలను నిలిపివేస్తారని తెలిపారు. బ్రిడ్జ్ నిర్మాణం వలన వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా నగరపాలక సంస్థ, పోలీస్ శాఖ ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రత్యామ్నాయ మార్గాలుగా గుర్తించిన రహదారులను పూర్తి స్థాయిలో విస్తరించి, ఆక్రమణలు తొలగించి వాహన దారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రత్యామ్నాయం చేస్తున్నాం : ఎస్పి సతీష్

జిల్లా ఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం సమయంలో తూర్పు నియోజకవర్గం నుంచి పశ్చిమ నియోజకవర్గంకు వాహనాల రాకపోకలకు ప్రత్యేకంగా ప్రత్యమ్నాయ మార్గాలతో రూట్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. కొత్తపేట శివాలయం వైపు వాహనాలు మూడువంతెల నుంచి, నల్లచెరువు, ఎత్తురోడ్డు సెంటరు వైపు వాహనాలు, లాలాపేట, పాత గుంటూరు వైపు వాహనాలు హిందూ కళాశాల సెంటరు నుంచి కంకర గుంట ఆర్వోబీ, ఆర్ యూ బీ నుంచి పశ్చిమ నియోజకవర్గం వచ్చేలా రూట్ ప్లాన్ సిద్ధం చేశామని తెలిపారు. అమరావతి నుంచి వచ్చే భారీ వాహనాలు, బస్సులు చిల్లీస్ సెంటరు నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు మీదుగా బస్టాండ్ వైపు మళ్లిస్తామన్నారు. లక్ష్మీపురం, కొరిటెపాడు, గుజ్జనగుండ్ల, ఎస్వీఎన్ కాలనీ వైపు నుంచి వాహనాలు కంకర గుంట ఆర్వోబీ, ఆర్ యూ బీ నుంచి తూర్పు నియోజకవర్గం వైపు వెళ్లేలా ప్లాన్ సిద్ధం చేస్తామన్నారు. ట్రాఫిక్ మళ్లింపుపై ప్రజలకు అవగాహన కలిగేలా పూర్తి స్థాయిలో రూట్ మ్యాప్‌పై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు.

రేపటి నుండి స్వయం ఉపాధి పథకాల దరఖాస్తుల పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో 2024-25 ఏడాదికి స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల గురువారం నుంచి దరఖాస్తుల పరిశీలన ఉంటుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం బ్రహ్మానందరెడ్డి స్టేడియం, పశ్చిమ నియోజకవర్గంలో 4వ తేదీ ఎన్టీఆర్ స్టేడియంలో, ప్రత్తిపాడు నియోజకవర్గంలో 7వ తేదీ అమరావతి రోడ్ నవీన స్కూల్లో పరిశీలన ఉంటుందని తెలిపారు. బిసి, కాపు, ఈబిసి, ఏపి వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, క్షత్రియ, రెడ్డి తదితర ఫైనాన్స్ కార్పొరేషన్లకు సంబంధించి వార్షిక ప్రణాళిక, బ్యాంక్ లింగ్ స్కీమ్‌ల లబ్దిదారుల్ని ఎంపిక కోసం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పరిశీలన ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న వారు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కాపీ, విద్యార్హతలు, కుల, ఆదాయ, నివాస ధ్రువ పత్రాలు, బ్యాంక్ పాస్‌బుక్, పాన్‌కార్డ్, ఆధార్ కార్డ్‌ల జిరాక్స్ కాపీలు, ఒక పాస్ పోర్ట్ ఫోటోతో క్యాంప్‌లకు హాజరు కావాలని సూచించారు.

ఈతకు వెళ్లి యువకుడు మృతి

ప్రజాశక్తి - పెదకాకాని

మృతుడు జానీ (ఫైల్)

మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో గల గుంటూరు ఛానల్ కాలువలోకి ఈతకు దిగిన యువకులలో ఒకరు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. మంగళదాస్ నగర్‌కు చెందిన షేక్ కాలేషా, వజీద దంపతులకు ముగ్గురు సంతానం. అయితే భార్యాభర్తలు కొన్ని సంవత్సరాలుగా వేరు ఉండటంతో పిల్లలు తల్లి వజీద దగ్గరే ఉంటున్నారు. వీరిలో పెద్ద కుమారుడు షేక్ జానీ (18) గుం టూరు నగరంలోని ఓ బట్టల షాపులో గుమస్తాగా పనిచేస్తు న్నాడు మంగళవారం తన స్నేహితులతో కలిసి తక్కెళ్ళపాడులోని గుంటూరు ఛానల్లో ఈతకు దిగడంతో ఈత రాక మునిగి పోయాడు. స్థానికులు గమనించి కాపాడే ప్రయత్నం చేసే లోపు మృతి చెందాడని తెలియజేశారు.

గడ్డివాముల నుండి ఎగసిపడుతున్న మంటలు

15 గడ్డి వాములు దగ్ధం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని పినపాడు చెరువు సమీపంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాదంలో 15 గడ్డివాములు అగ్నికి ఆహుతయ్యాయి. ఆ ప్రాంతానికి చెందిన 13 మంది రైతులు పాడి పశువుల మేత కోసం 46 ఎకరాల వరి గడ్డిని కుప్పలుగా ఉంచారు. అనుకోకుండా సంభ వించిన అగ్నిప్రమాదంలో వాములన్ని దగ్ధ మయ్యాయి. అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకున్నప్పటికీ గడ్డివాములు పక్కపక్కనే ఉండ డం, పైగా మధ్యాహ్న సమయంలో ప్రమాదం సంభవించడంతో గాలికి మంటలు అదుపు చేయడం సాధ్యం కాలేదు. దగ్ధమైన గడ్డి విలువ దాదాపు రూ.6 లక్షలు ఉంటుందని బాధితులు చెబుతున్నారు. కారణాలు తెలియాల్సి ఉంది.

పోలీసుల అదుపులో నిందితుడు

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - అమరావతి

దొంగతనం కేసుకు సంబంధించి 10 గంటల సమయంలో అమరావతి బస్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న గార్లపాటి నాగేంద్ర కుమార్ అనే వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈనెల 13వ తేదీన లింగాపురం గ్రామంలో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గుర్తు తెలియని వ్యక్తి షేక్ మీరాబీ అనే వారి ఇంట్లోకి తలుపులు తీసుకుని వెళ్లి బీరువా తెరిచి బీరువాలోని బంగారు గాజులు, ఉంగరము, చంపచోరాలు వంటి బంగారు నగలు దాదాపు 55 గ్రాములు, 40 వేల నగదు దొంగలించు కొని తీసుకుని వెళ్లారు. ఈ కేసుకు సంబంధించి అదే గ్రామానికి చెందిన నాగేంద్ర కుమార్ అనే వ్యక్తిని అనుమానితుడిగా భావించి ప్రత్యేక టీములతో గాలించి ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని దగ్గర ఉన్న 55 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 40 వేల నగదు అతని సొంత ఖర్చుల నిమిత్తం ఖర్చు చేసినట్లు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి అమరావతి సిఐ రాజశేఖర్ తెలపడం జరిగింది.

మహారాజ శ్రీ నరసరావుపేట ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో..
E.P 17/2024 IN O.S. 1/2020

గొంటు కోటిరెడ్డి .... డిక్రీ హోల్డరు/వాది

మరియు

1) వాసవి ఫర్టిలైజర్స్ నరసరావుపేట, రి॥ బై, ఇట్స్ ప్రొప్రయిటర్ : కనమర్లపూడి చంద్రశేఖర్,
2) కనమర్లపూడి చంద్రశేఖర్ S/o కృష్ణమూర్తి, హిందువు, వయసు 50 ఏళ్ళు, వ్యాపారం, R/D No: 193, వీధి నెం. 340, భరంపేట, నరసరావుపేట పోస్ట్, మండలం, పల్నాడు జిల్లా.

..... జడ్జిమెంట్ డెటార్స్/ప్రతివాదులు

పైన తెలిపిన అమలు పిటిషను లో ఇందలి డిక్రీ హోల్డర్, ఇందలి జడ్జిమెంట్ డెటార్సుకు ఎన్ని పర్యాయములు వేలము నోటీసులు పంపియున్నను తీసుకోనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది. వాయిదా ది.10-04-2025 న అయి ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా కానీ లేక మీ న్యాయవాది ద్వారా కానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా ది.10-04-2025

ఇట్లు.
ముత్తవరపు శ్రీనివాసరావు,
అడ్వకేట్, నరసరావుపేట- 522601
సెల్ నెం.9603037801

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT CHILAKALURIPETA
I.A No. 1093 of 2019
in
O.S. No. of 20

Between:-
Kapil Chit Funds Pvt. Ltd,
Rep. By it's Legal Officer, Chilakaluripeta Branch, Guntur District.
...Petitioner/Plaintiff
And
Panguluri Bujji Babu & Others
...Respondents/Defendants

Notice to Respondent No. 1
1. Panguluri Bujji Babu, S/o. Rama Rao, R/o. Flat. No: A5, Sri Sai Vishnu Residency, 2nd Line, 1st Line Extention, Vidya Nagar, Guntur, Guntur District.
(Respondent No. 1)

Please take notice that the above Petitioner had filed for recovery of Suit amount and the Honourable Court ordered notice to you and posted the case to 15-04-2025 for your appea rance. So you are here by requested to appear before the Hon'ble Principal Civil Judge (Junior Division) at Chilakaluripeta on 15-04-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Principal Civil Judge (Junior Division) at Chilakaluripeta)

Hearing Date: 15-04-2025

T. Rama Krishna,
Advocate
Chilakaluripeta

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT CHILAKALURIPETA
I.A No. 1096 of 2019
in
O.S. No. of 20

Between:-
Kapil Chit Funds Pvt. Ltd,
Rep. By it's Legal Officer, Chilakaluripeta Branch, Guntur District.
...Petitioner/Plaintiff
And
Panguluri Bujji Babu & Others
...Respondents/Defendants

Notice to Respondent No. 1
1. Panguluri Bujji Babu, S/o. Rama Rao, R/o. Flat. No: A5, Sri Sai Vishnu Residency, 2nd Line, 1st Line Extention, Vidya Nagar, Guntur, Guntur District.
(Respondent No. 1)

Please take notice that the above Petitioner had filed for recovery of Suit amount and the Honourable Court ordered notice to you and posted the case to 15-04-2025 for your appea rance. So you are here by requested to appear before the Hon'ble Principal Civil Judge (Junior Division) at Chilakaluripeta on 15-04-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Principal Civil Judge (Junior Division) at Chilakaluripeta)

Hearing Date: 15-04-2025

T. Rama Krishna,
Advocate
Chilakaluripeta

మహారాజశ్రీ నరసరావుపేట ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ..
ఓ.ఎస్ నెం. 391/2023

దండా శ్రీనివాసరావు ..... వాది

V/s

చీమల వెంకట పుల్లారావు ......ప్రతివాది
చీమల వెంకట పుల్లారావు S/o మస్తాన్ రావు, నివాసం మూడు బొమ్మల సెంటర్, నాయుళ్ల బజారు, నకరికల్లు (పోస్ట్) మండలం, పల్నాడు జిల్లా.

To,

పైన తెలిపిన దావాలో ఇందలి వాది ప్రతివాదికి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాల యాపన చేయుచున్నందున శ్రీ పై కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ నోటీసు నిమిత్తం ది.21-04-2025వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

వాయిదా ది. 21-04-2025

ఇట్లు.
ముత్తవరపు శ్రీనివాసరావు, అడ్వకేట్ ,
నరసరావుపేట, 522601.
పల్నాడు జిల్లా.

PUBLIC NOTICE

We have been duly instructed by our client Yavagoni Hareesh, R/o. House No.5-3/6/29, Plot No.28 & 29 RNS Colony, Boduppal, After Sri Vijaya Ganapathi Temple, Ghatkesar, Boduppal, KV Ranga Reddy District, Andhra Pradesh do hereby inform the General Public that.

A part of the public notice mentioned schedule property was purchased by one Mummalaneni Mahalakshmamma from Savaram Ankamma on 02-01-1957 vide docno.42/1957 at SRO Guntur to an extent of 130 sq.yards. Another part of the public notice mentioned schedule property purchased by Savaram Hanumantha Rao executed a regd. relinquishment deed on 10-02-1960 vide document no.433/1960 in favour of his wife Lakshmamma @ Bullemma to an extent of 2280 sq.ft along with Daba House and 18.19 sq.ft of joint nadava site, on 10-07-1953 vide doc. No.1979/1953 having purchased on 10-07-1953 vide doc. No.1979/1953. Savaram Lakshmamma @ Bullemma executed a regd. will on 27-12-1971 vide document No.181/BKIII/1971 at SRO Guntur for the properties covered under doc.Nos. 1979/1953, 438/1960 bequeathing jointly in favour of Mummalaneni Mahalakashmamma and her son Anjaneyulu and said Savaram Lakshmamma died on 19-01-1972. The said Mummalaneni Mahalakshmamma died intestate on 17-11-1994 leaving behind her sons 1) Anjaneyulu, 2) Maheswara Rao, 3) Sesha Venkata Koteswara Rao, 4) Madhava Rao, 5) Venkata Ramana. The said Mummalaneni Sesha Venkata Koteswara Rao died intestate on 10-06-1990 leaving behind him his wife 6) Vijaya Lakshmi, daughters 7)Neeraja, 8) Sailaja, minor sons 9) Vamsi Krishna, 10) Sai Krishna and got executed a regd. partition deed on 21-11-1996 vide doc.No.7545/1996 at SRO Guntur as A,B,C,D,E,F schedules, the notice mentioned schedule property mentioned as A Schedule in the said partition deed fell to the share of Mummalaneni Anjaneyulu and he died intestate on 11-11-2009 leaving behind him his wife Manikyala Devi and son Lokesh and they executed a regd. sale deed on 24-05-2023 vide document No.5767/2023 in favour of Kota Ramesh, S/o. Venkateswara Rao. Our client intending to get executed an un-registered agreement of sale from Kota Ramesh, House No.9-11-136, Groundnuts factory road, Kothapet, Guntur city, and making all the documents ready to get it registered on his name. If anyone has objections, claims and rights on the schedule property they should inform to the below mentioned address or to our client within seven (07) days with the documentary evidence, failing which the schedule property will be treated as objection less property and our client will get it registered on his name. The claims, objections and rights if raised afterwards will not bind the property or our client.

Schedule of the property covered under Doc. No.5767/2023 at SRO Guntur.

Guntur District, Guntur Sub-District, within Guntur Municipal corporation area, Arundelpet old ward No.3, New ward No.8, Block No.3, TS No.163 an extent of 125 sq.yards along with RCC Daba and ACC Sheeted house out of Acs.0.220 sq.ft, with assessment No.6233, present assessment No.1021039119, Door no. 6-17-12,6-17-12A is being bounded by:

East : Property belongs to Mummalaneni Maheswara Rao 60'0"
South : Compound wall belongs to Mekapati Rama Rao and others and Valluri Lakshmaiah and others. 18'9
West : Compound wall belongs to Mutukuri Bala Kotaiah and others 60'
North: Municipal Road 18'9

within these boundaries an extent of 125 sq. yards or 104.51 sq.mts of site along with RCC Daba House and sheeted house with all appurtenances, fixtures, fittings, municipal tap electricity service connection Nos.1111400097832, 1111400302738, 1111400302737, 1111400016781.

GANGARAJU JAGADEESA CHANDRA BABU,
NELAKUDITI ANURADHA
Advocates.
5-50-24/A, 6/14, Brodipet, Guntur-522 002.
Cell No.94904 50566.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి తెనాలి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 1900/2024
ఇన్ ఓ.యస్.నెం.581/2024

బిట్వీన్ :
శ్రీ పాలశెట్టి తేజ .... పిటీషనరు/వాది

ఎదిరి

కోట జయలక్ష్మి మాణిక్యం అండ్ 3 అదర్స్
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు,
2వ రెస్పాండెటు- ప్రతివాది :
కోట పద్మిని, D/o (లేటు) లక్ష్మీ సత్యనారాయణ, హౌస్ నెం.18-5-2, గొర్రె వెంకటప్పయ్యవీధి, సాలిపేట, తెనాలి.
3వ రెస్పాండెటు- ప్రతివాది :
కోట లక్ష్మిసాయి రుక్మిణి, D/o (లేటు) లక్ష్మీ సత్య నారాయణ, హౌస్ నెం.18-5-2, గొర్రె వెంకటప్పయ్యవీధి, సాలిపేట, తెనాలి.

పై నెంబరు దావాలోని ఐ.ఎ. నెం. 1900/2024 టెంపరరీ ఇంజక్షన్ పిటీషన్‌లో 2,3 రెస్పాండెంట్లు-ప్రతివాదులు అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఐ.ఎ. నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా ఐ.ఎ. నోటీసులు ఇవ్వడమైనది. సదరు నోటీసుల ప్రకారం ది. 15-4-2025 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు పై నెంబరు దావాలోని ఐ.ఎ. 1900/2024ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 15-4-2025

తాడిబోయిన శ్రీనివాసరావు,
పిటీషనరు/వాది తరపు న్యాయవాది,
తెనాలి. సెల్ : 98483 63744.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి తెనాలి వారి కోర్టులో
ఓ.యస్.నెం.581/2024

బిట్వీన్ :
శ్రీ పాలశెట్టి తేజ .... వాది

ఎదిరి

కోట జయలక్ష్మి మాణిక్యం అండ్ 3 అదర్స్
.... ప్రతివాదులు

టు,
2వ ప్రతివాది :
కోట పద్మిని, D/o (లేటు) లక్ష్మీ సత్యనారాయణ, హౌస్ నెం.18-5-2, గొర్రె వెంకటప్పయ్యవీధి, సాలిపేట, తెనాలి.
3వ ప్రతివాది :
కోట లక్ష్మిసాయి రుక్మిణి, D/o (లేటు) లక్ష్మీ సత్య నారాయణ, హౌస్ నెం.18-5-2, గొర్రె వెంకటప్పయ్యవీధి, సాలిపేట, తెనాలి.

పై నెంబరు దావాలో 2,3 ప్రతివాదులయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారా దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు ఇవ్వడమైనది. సదరు ఈ దావా సమన్లు ప్రకారం ది.15-4-2025 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు పై నెంబరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయట మైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 15-4-2025

తాడిబోయిన శ్రీనివాసరావు,
వాది తరపు న్యాయవాది,
తెనాలి.
సెల్ : 98483 63744.

మహారాజశ్రీ అదనపు జిల్లాజడ్జి కోర్టు మరియు ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు, విజయవాడ.
ఎఫ్.సి.ఓ.పి. నెం. 1698 /2023

బిట్వీన్ :
వీరబత్తిని జోసెఫ్‌రాజు .... పిటీషనర్

మరియు

వీరబత్తిని (చిరసాని) స్వాతి .... రెస్పాండెంటు

రెస్పాండెంటు చిరునామా :
వీరబత్తిని (చిరసాని) స్వాతి, W/o వీరబత్తిని జోసెఫ్ రాజు, D/o చిరసాని వెంకటేశ్వరరావు, క్రిస్టియన్, వయస్సు సుమారు 36 సం॥లు, ప్రైవేట్ ఉద్యోగి, డి.నెం. 3-397/1 నివాసి, ఉండవల్లి, హరిజనవాడ, తాడేపల్లి మండలం, గుంటూరుజిల్లా -522501

పై నెంబరు తెలిపిన పిటిషన్లలో ఇన్ ఎఫ్.సి.ఓ.పి. నెం. 1698 ఆఫ్ 2023 మీరు రెస్పాండెంటు అయివున్నారు. మీకు పై తెలిపిన కోర్టు నుండి నోటీసులు పంపించిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు పిటీషన్లలో ది. 12-5-2025నకు వాయిదా అయివున్నది. కావున మీరు పై తెలిపిన కోర్టుయందు ఉదయం 10-30 గం.లకు మీరు ప్రత్యక్షంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షంగా కోర్టువారు తీర్మానం చేయుదురు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 12-5-2025

ఇట్లు
పిటీషనర్
వీరబత్తిని జోసెఫ్‌రాజు,
తండ్రి : రాజారావు, క్రిస్టియన్,
డోర్ నెం. 1-3/4166/1 నివాసి,
ఆర్‌సిఎం చర్చి స్ట్రీట్, విద్యాధరపురం,
విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520012.
సెల్ : 96033 39559

ఫీల్డు అసిస్టెంట్లతో మాట్లాడుతున్న ఎంపిడిఓ

కోర్టు చెప్పినా విధుల్లోకి తీసుకోని ఎంపిడిఓ

ప్రజాశక్తి - నకరికల్లు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలలో పని చేసే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించి తమ పార్టీకి అనుకూలమైన వారిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించుకున్నారు. నకరికల్లు మండలంలో గతంలో పనిచేసిన త్రిపురాపురం, రూపెన గుంట్ల, చేజర్ల, తురకపాలెం, గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేసిన దానికి జీతాలు ఇవ్వకుండానే రాజకీయ నాయకులు విధుల నుంచి తొలగించాలని చూడటంతో వారంతా హైకోర్టును ఆశ్రయించగా విధుల్లోకి తీసుకోవాలని కోర్టు ఉత్తర్వులను జారీ చేసింది. ఫీల్డ్ అసిస్టెంట్‌లు హైకోర్టు ఉత్తర్వులను తీసుకొని పల్నాడు జిల్లా డ్వామా పిడి సిద్ధలింగమూర్తిని కలవగా వారందరిని విధుల్లో తీసుకోవాలని నకరికల్లు ఎంపీడీవో కాశయ్యకు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మంగళవారం ఎంపీడీవో కాశయ్యను కలవగా విధుల్లోకి తీసుకోకుండా కోర్టు ద్వారానే సమాధానం చెబుతామని తెలిపారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవోకు అర్జీలు అందజేశారు.

వాలంటీర్ల ఆశలపై నీళ్లుచల్లిన కూటమి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గత ఏడాది ఉగాదినాడు వాలంటీర్లకు తీపి కబుర్లు చెప్పి తీరా అధికారంలో వచ్చాక తొలి ఉగాది రోజున వాలంటీర్లకు తీపి కబురు చెబుతాడని ఆశిస్తే, అసలు వాలంటీర్ల ప్రస్తావనే చేయకపోవడంతో వాలంటీర్లు తీవ్ర నిరాశకు గురయ్యారని సామాజిక ఉద్యమ కార్యకర్త, ఏపి గ్రామ, వార్డు వాలంటీర్ల సంఘం గౌరవ సలహాదారు ఈదర గోపీచంద్ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఉగాది సంబరాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు పంచె, నుదిటి బొట్టు ధరించి పేదరికం, ఆర్థిక అసమానతల నిర్మూలనే తన ఆశయమని ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు. బహిరంగ సభలో తన సంపద లక్ష కోట్లు అని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెలకొన్న ఆర్థిక సమానతల నిర్మూలనకు తనవంతు ఎంత కేటాయిస్తారో చెప్పకుండా, ఆ బాధ్యత మీరంతా తీసుకోవాలని ఎదుటి వాళ్ళ మీదకి నెట్టేశాడన్నారు. వీధి నాటకం మాదిరి పి-4 కార్యక్రమం పేలవంగా సాగిందన్నారు. సభ నుండి ప్రజలు వెళ్ళిపోతుంటే భరించలేక.... బడుగు బలహీన వర్గాలు పూటకి ఆలోచిస్తారు,చెప్తున్నా వినరు, వీళ్ళింతే -అంటూ పేదల పట్ల తనదైన శైలిలో అవమానపరిచారన్నారు. దగాపడ్డ వాలంటీర్లు, సూపర్ సిక్స్ పథకాలు లేక డీలాపడ్డ పేద వర్గాలు కలిసికట్టుగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్నవీరబ్రహ్మాం

బడ్జెట్లో చేనేత కార్మికులకు మళ్లీ మొండి చేయి

ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అనుముల వీరబ్రహ్మాం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఈసారి కూడా చేనేత కార్మికులకు మొండి చేయి చూపిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల వీరబ్రహ్మాం అన్నారు ఈ మేరకు మంగళవారం స్థానిక పణిదం చేనేత సహకార సంఘం బిల్డింగులో జరిగిన సంఘం పల్నాడు జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టా శివ దుర్గారావు అధ్యక్షత వహించారు. వీరబ్రహ్మాం తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్చిలో ప్రవేశపెట్టిన 3.22 కోట్ల బడ్జెట్లో చేనేత రంగానికి రూపాయి కూడా కేటాయించలేదని అన్నారు త్రిఫ్ట్ ఫండ్ స్కీమ్ పాత బకాయి కింద కేవలం రూ. 5కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని అన్నారు.

పర్మినెంట్ చేయాలని మున్సిపల్ కార్మికుల నిరసన

మాచర్లలో ధర్నా చేస్తున్న కార్మికులు

పిడుగురాళ్లలో

మాచర్ల : పురపాలక సంఘాల్లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ.సాల్మన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సాల్మన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో ఇంజనీరింగ్, పారిశుద్ధ్య, ఆఫీస్, వాటర్ వర్క్స్ విభాగల్లో అనేక సంవత్సరాల నుండి కార్మికులు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో పని చేస్తున్నారని అన్నారు. అప్కాస్ కింద ఉన్న ఉద్యోగులందరినీ కూటమి ప్రభుత్వం ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొమెర రమణ, అనసూర్య, గోగుల కళావతి, బత్తుల చిన్నమ్మాయి, బత్తుల రమణ, కనకమ్మ, ఆదిరాల దిబ్బయ్య, జల్ది కుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల: మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలోని బంగ్లా సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ మాట్లాడుతూ ఆప్కా సంస్థను రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పడాన్ని ఆమె ఖండించారు. అకారణంగా తొలగించిన కాంద్రగుంట మేరమ్మను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిలక సునీత, భక్తుల రామారావు మొగిలి ప్రతాప్, కంప సాగర్ బాబు, జయమ్మ, అన్నపూర్ణ, మేరమ్మ, సురేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆప్కాస్, ప్రైవేట్ ఏజెన్సీలు రద్దు చేయాలని ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు సిలార్ మసూద్ డిమాండ్ చేశారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగానరసరావు పేట మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి మల్లమ్మ సెంటర్, కూరగాయల మార్కెట్ మీదుగా తిరిగి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సిలార్ మసూద్ మాట్లాడుతూ నరసరావుపేట మున్సిపాలిటీలో శాశ్వత స్వభావం కలిగిన పనులను నిర్వహిస్తు న్న మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగం కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి యోహాన్, పిట్ట ఏసు, జీవరత్నం, వీరకుమార్, విజయలక్ష్మి, నరసింహారావు, నవీన్ కుమార్, ఉప్పల్లిరాజు, శ్రీను, ఇంద్రయ్య, దేవదానం, లత, నాగమణి, జొన్నలగడ్డ వీరమ్మ, మల్లేశ్వరి, సమాధానం, శివ కుమారి, నాగరాణి, ఖాదర్‌వలీ, జగన్నాథం, పత్రా కోటేశ్వరావు పాల్గొన్నారు.

నరసరావుపేటలో

ప్రజాశక్తి-సత్తెనపల్లి: ఆప్కాస్ రద్దుచేసి పొరుగు సేవల సిబ్బందిని ప్రైవేటు ఏజెన్సీలకు కట్టపెట్టే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడనాడాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు సత్తెనపల్లి పట్టణ కార్యదర్శి ఎం హరిపోతురాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆప్కాస్ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలను ఏప్రిల్ ఒకటి నుండి అమల్లోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఈ నేపథ్యంలో మంగళవారం సత్తెనపల్లి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు స్థానిక గార్లపాడు బస్టాండ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షకార్యదర్శులు ప్రభు కుమార్, బొమ్ము రాజశేఖర్, మేడి సత్యవతి, సిఐటియు పట్టణ సహాయ కార్యదర్శి జడ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

దుర్గి మండలంలో పింఛన్లు పంపిణీ - అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నీటి తొట్టెలకు శంకుస్థాపన చేస్తున్నకలెక్టర్

వృద్ధునికి పెన్షన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా మంగళవారం కలెక్టర్ పి.అరుణ్ బాబు దుర్గి మండలంలో స్వయంగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఓబులేసునిపల్లెలో వేసవి దృష్ట్యా పశువుల దాహార్తి తీర్చడానికి ప్రభుత్వం నిబంధన మేరకు నిర్ణీత కొలతలతో ఏర్పాటు చేయనున్న మంచినీటి తొట్టెలకు శంకుస్థాపన చేశారు. పశువుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని గ్రామానికి మంచినీటి తొట్టిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దుర్గిలో ఉన్న ఆచార్య నాగార్జున శిల్పకళా శిక్షణ కేంద్రాన్ని సందర్శించి శిల్పాలు చెక్కే విధానాన్ని పరిశీలించారు. శిక్షణ నిర్వహిస్తున్న తీరు సంబంధిత కళాశాల నిర్వాహకులు చెన్నుపాటి శ్రీనివాసాచారి, చెన్నుపాటి సీతా రామయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధర్మవరం గ్రామంలో ప్రకతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న 30రకాల విత్తనాలు వేసిన పొలం సాగు విధానాన్ని, 18 రకాల కూరగాయలు సాగు చేస్తున్న పొలాలను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ విధానం వలన భూసారం పెరుగుతుందని నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు.ఖరీఫ్‌లో సాగు చేసే పంటకు పోషకాలు లభ్యమవుతాయన్నారు. తద్వారా రసాయనిక ఎరువులు, రసాయనక పురుగు మందులు అవశేషాలు లేని ఆరోగ్యకర దిగుమతులు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మురళీకష్ణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి సిద్ధలింగమూర్తి, మండల ప్రత్యేక అధికారి గబ్రు నాయక్ ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ వాణి , ఐసిఆర్ పి ప్రసన్న లక్ష్మీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వారం రోజుల్లోగా పైలట్ రీసర్వే పూర్తి చేయండి : జెసి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో 25 పైలట్ ప్రాజెక్టు గ్రామాలలో నిర్వహిస్తున్న భూముల రీసర్వే వారం రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ఆదేశించారు. కలెక్టరేట్‌లో రెవెన్యూ, సర్వే, పౌర సరఫరాల శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వాస్తవ భూ హక్కుదారుల సమాచారాన్ని సర్వేలో నమోదైన వివరాలను సరి చేసి గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేయాలన్నారు. రేషన్‌కార్డు దారుల ఈకెవైసి ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్య క్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి నారద ముని, ఆర్డీఓ కె.మధులత, సర్వే ఏడీ భానుకీర్తి, తహశీల్దార్ కె. వేణుగోపాలరావు పాల్గొన్నారు.

ఇండియన్ అక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీల్లో పరుగుల వీరుడు అబ్దుల్లా

ప్రజాశక్తి - వినుకొండ

మెడల్ సాధించిన అబ్దుల్లా

కర్ణాటక రాష్ట్రం లోని శ్రీ కాంతి రావు స్టేడియంలో ఇండియన్ అదెల్టిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన పోటీలలో విను కొండ పట్టణానికి చెందిన క్రీడాకారుడు షేక్ అబ్దుల్లా పాల్గొన్నారు. మార్చి 30, 31 రెండు రోజులపాటు జరగగా నిర్ణీత లక్ష్యం 225 కిలో మీటర్ల పోటీలలో పాల్గొని ఇండియా రికార్డు మెడల్ సాధించినట్టు ఒక ప్రకటనలో తెలియజేశారు.

డ్రింక్ పంపిణీ చేస్తున్న జనచైతన్య సమితి

ఆరెంజ్ డ్రింక్ పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

జనచైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మినరల్ వాటర్ చలివేంద్రం వద్ద ఆరెంజ్ డ్రింక్‌ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతకు ప్రజలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చలివేంద్రాన్ని ఉపయో గించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 400 మందికి ఆరంజ్ డ్రింక్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో షేక్ నన్నే మియ, గుడిపూడి నాగేశ్వరరావు ఉన్నారు.

నేడు పెదకూరపాడులో ప్రజాదర్బార్

ప్రజాశక్తి - పెదకూరపాడు

శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ బుధవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తారని మండల టిడిపి అధ్యక్షులు ఆర్తిమళ్ళ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు మీ సమస్యలు విన్నవించుకొని పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు. పెదకూరపాడులోని పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌లో ఉదయం 9 గం.ల నుంచి మధ్యాహ్నం 12 గం.ల వరకు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

నేడు ఎ.ముప్పాళ్లలో తిరునాళ్ల

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ ముప్పాళ్ళ గ్రామంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్ళను బుధవరం ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రెండు భారీ విద్యుత్ ప్రభలను గ్రామస్తులు ఏర్పాటు చేస్తున్నారు. తిరునాళ్ళకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పార్కింగ్ స్థలాలను ఎస్సై ఎం ఉమామహేశ్వరరావు పరిశీలించారు.

మంత్రి నిమ్మల రామానాయుడుతో గడిపూడి వేణు గోపాలరావు

తాగునీటి కోసం మంత్రికి వినతిపత్రం

ప్రజాశక్తి-ఈపూరు

పెరుమాళ్ళపల్లి మేజర్ కాలువకు ఈనెల 15 వరకు నీటిని విడుదల చేయాలని వినుకొండ డిసి చైర్మన్ గడిపూడి వేణుగోపాలరావు సచివాలయంలో రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని మంగళవారం కలిసి విన్న వించారు. తాగునీటి ఎద్దడి దృష్ట్యా నియోజకవర్గంలోని తాగునీటి చెరువులు నింపేందుకు నీరు విడుదల చేయాలని వినతి పత్రం అందజేశామన్నారు. అలాగే గతంలో చేసిన నీరు చెట్టు పనులకు సంబంధించిన బిల్లులను విడుదల చేయాలని కోరి నట్లు వేణుగోపాలరావు తెలిపారు. మంత్రిని కలిసిన వారి లో ములకలూరు డీసీ చైర్మన్ నక్కా బుల్లిశ్వరరెడ్డి, చీకటిగల పాలెం డీసీ చైర్మన్ ముత్తినేని ఏడుకొండలు, నూజెండ్ల జడ్పిటిసి ముండ్రు సుబ్బారావు, మాజీ డిసి కె వెంకటనరసయ్య ఉన్నారు.

కవి బ్రహ్మకు నివాళి అర్పిస్తున్న అభిమానులు

కవి బ్రహ్మ వెంకట నరసయ్యకు నివాళి

ప్రజాశక్తి - పెదకూరపాడు

కవిబ్రహ్మ ఏటుకూరి వెంకట నరసయ్య యువతకు, సమాజానికి ఆదర్శమని క్రోసూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాల్ రావు అన్నారు. మంగళవారం పెద కూరపాడులోని లైబ్రరీ సెంటర్లో పెదకూరపాడు అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో వెంకటనరసయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజాకవి దర్శి శేషారావు మాట్లాడుతూ పెద కూరపాడు గ్రామానికి చెందిన వెంకట నరసయ్య తన కవితల ద్వారా గ్రామానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. ఆనాటి సమాజంలో ఉన్న రుగ్మతలను తన కవితలు ద్వారా చీల్చి చెండారన్నారు. కార్యక్రమంలో ప్రజాకవి దర్శి శేషారావు, కాల్వ అప్పారావు, కంచర్ల నాగేశ్వరరావు, మలినేని మస్తాన్రావు, పొట్టి శ్రీనివాసరావు, డి మోహన్ రావు, షేక్ మొహిద్దిన్, కోరం పల్లి నరసింహారావు పాల్గొన్నారు.

పశువుల తాగునీటి కుంటకు భూమి పూజ చేస్తున్న సర్పంచ్

పశువుల తాగునీటి తొట్టెల నిర్మాణం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వేసవిలో పశువులకు దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వ ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో తాగునీటి తొట్లు నిర్మిస్తున్నామని గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపిడి పివీ నారాయణ అన్నా రు. సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామంలో నీటి తొట్ల నిర్మా ణానికి మంగళవారం భూమి పూజ చేశారు. గ్రామ సర్పం చ్ బలిజేపల్లి రమాదేవి భూమి పూజ చేశారు.నారాయణ మాట్లాడుతూ మండలంలో గర్నెపూడి,పెదమక్కెన, నందిగామ, గుడిపూడి, గుజ్జర్లపూడి,ఫణిదం, డీడీపాలెం, భట్లూరు, గోరంట్ల గ్రామాల్లో పశువుల తాగునీటి గుంటలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, టిడిపి నాయకులు కోమటినేని శ్రీనివాసరావు, శోభారాణి, ఆళ్ళ సాంబయ్య, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

దిక్కుతోచని స్థితిలో బర్లీ పొగాకు రైతులు

కొనేవారు రాక... ఒలవలేక వదలి వేస్తున్న వైనం

ప్రభుత్వం ఆదుకోదు... లోన్ సౌకర్యం లేదు

పొలాల్లో ఉంచిన పొగాకు

వేలూరు గ్రామంలో వదలి వేసిన పొగాకు పొలం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రభుత్వం ఆదుకోదు. బ్యాంక్ లోన్లు ఇవ్వదు. ప్రత్యేకంగా ఈ సంవత్సరం మద్దతు ధరలు లేవు. కనీసం ఉన్న ఆకునైనా కొనే నాథుడు లేడు. దీంతో కొంత మంది రైతులు అసలు ఒలవ కుండా చేలను వదిలేశారు. రైతుల పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా ప్రభుత్వ అధికారుల్లో కానీ, పొగాకు బోర్డులో గాని కదలికలు లేకపోవడం బాధా కరమని పొగాకు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొగాకు సాగు అంటే మొదలు దగ్గర నుంచి చివరి వరకు రైతులు పూర్తి స్థాయిలో డబ్బు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. పోయిన సంవత్సరం ఈ సమయానికి మొత్తం అమ్మకాలు జరిగాయి. ఈ సంవత్సరం ఏప్రిల్ వచ్చినా ఇంకా కొను గోళ్లు ప్రారంభమే కాలేదు. దీంతో రైతులు కూలి చెల్లించ లేక మొహాలు చాటేస్తున్నారు. మరి కొందరైతే ఆకు వలిస్తే కూలీలకు డబ్బు ఇవ్వాలిస వస్తుందని పొలాల్లోనే వదిలి వేశారు. తెచ్చిన అప్పుకు వడ్డీలు పెరిగిపోతుడటంతో ఏమి చేయాలో పాలుపోక పోగాకు రైతులు తీవ్ర మనస్తాపంతో ఉన్నారు. ఒక ప్పుడు తెల్ల బంగారంగా పిలువ బడిన పత్తి పంట చీడ పీడలను తట్టు కోలేక పోతోంది. దీంతో రైతులు మిరప సాగుకు పట్ల మొగ్గు చూపారు. మిర్చి కూడా తెగుళ్ళ ను తట్టుకోలేక పోతోంది. ధరల్లో వ్యత్యాసం ఉండడంతో నష్టాలు వస్తున్నాయి. పొగాకును ఈ సంవత్సరం మండలం లో 4500 ఎకరాల్లో, బర్లీ పొగాకును సాగు చేశారు. సాగు ఖర్చులు ఎకరాకు కౌలు రూ.30 వేలు కలుపుకుని రూ.1.40 లక్షల దాకా అయ్యాయి. ఖర్చులు పెరిగినప్పటికీ కొద్దిమేరైన ఆదాయం వస్తుందనే ఆశతో పొగాకును సాగుచేశారు. సొంత పొలం లేని రైతులు సైతం ఎకరానికి రూ. 30 నుంచి రూ.40 వేల కౌలు చెల్లించి మరీ పొగాకు సాగు చేశారు. మిగిలిన డబ్బు వడ్డీలకు తెచ్చారు. వారి పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. పంట అమ్మ లేక అప్పులు తీర్చలేక, కుటుంబాలు గడవక నానా ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం మొదటి విరుపు అడుగు ఆకును క్వింటా రూ.8 నుంచి రు10 వేలకు కొనుగోలు చేశారు. ఈ ఏ డాది అదే ఆకును రూ.4 నుంచి రూ. 5 వేలకు మించి కొనుగోలు చేయడం లేదు. రెండో వలుపు, మూడో వలుపు పొగాకును గత సంవత్స రం క్వింటా రూ.15 వేల నుంచి రూ. 18 వేలకు కొనుగోలు చేశారు. ఈ ఏడాది రూ10 వేలకైనా కొంటారో లేదోనని రైతులు సందిగ్ధంలో ఉన్నారు. ప్రభుత్వం స్పందించి పొగాకు బోర్డు వారితో సంప్రదింపులు జరిపి గిట్టుబాటు ధరలకు పంట ఉత్తత్పులు కొనుగోలు చేసేలా రైతులు కోరుతున్నారు.

మూగజీవాల దాహం తీర్చేందుకు నీటి తొట్టెలు : జీవీ

పనులను ప్రారంభిస్తున్న జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

మండు వేసవి దృష్ట్యా ఎక్కడా కూడా మూగజీవాలు ఇబ్బంది పడకూడదని పెద్దఎత్తున నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వచీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెల సంపదల పరిరక్షణ కోసం ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వినుకొండ మండలం నాగుల వరంలో ఉపాధి హామీ పథకం కింద మూగజీవాల కోసం నీటితొట్టెల నిర్మాణ పనుల్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో పశువులకు తాగు నీరు, గడ్డి కొరత లేకుండా చూసేందుకు ఎన్డీయే ప్రభు త్వం చర్యలు చేపట్టింద న్నారు. అవసరమైన చోట్ల ఈ తొట్టెలను నిర్మిస్తున్నామని, ఒక్కో తొట్టిని రూ.33,200తో సిమెంట్‌తో పక్కాగా నిర్మిస్తున్నామని తెలిపారు. బోరు మోటర్ ద్వారా తొట్టెలు ఎప్పటికప్పుడు నీటితో నింపుతామమన్నారు. ఒక్కో తొట్టికి 5,200 లీటర్ల నీరు అవసరమని, రక్షిత నీటి సరఫరా కోసం చర్యలు చేపడు తున్నామన్నారు. వీటిద్వారా అడవులు, పొలాల నుంచి తిరిగి వచ్చే పశువులకు ఇబ్బందులు తప్పుతాయన్నారు. పల్నాడు జిల్లాలో 317 నీటి తొట్టెలు రూ.1.05 కోట్లతో నిర్మిం చేందుకు ఏర్పాట్లు చేశామని, వినుకొండ నియో జకవర్గంలో 55 తొట్టెలకు రూ.18.26 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఇటీవలే 12,138 నీటి తొట్టెలు మంజూరు చేసిందని, 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించిందని తెలిపారు. ఇప్పటికే ఉన్న 9,044 తొట్టెలకు ఇవి అదనంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జున రావు, మండల పార్టీ అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు, మక్కెన కొండలు, చిరంజీవి, బ్రహ్మం, వీరగంధం ఆనంద్ పాల్గొన్నారు.

మిర్చిరైతులను ఆదుకుంటాం

రైతులను ఆదుకుంటాం అధైర్య పడొద్దు : ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతుల పక్షపాతి టిడిపి ప్రభుత్వ మని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరస రావుపేట మండలంలోని గురవాయిపాలెం గ్రామంలో మిర్చి రైతులను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ కలిసి మాట్లాడారు. ధరలు గిట్టుబాటు కాక తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని మిర్చి రైతులు ఎమ్మెల్యే ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత వరికి మద్దతు ధర కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మిర్చి రైతులకు అండగా ఉంటా రని దీనిపై అసెంబ్లీలో చర్చించారని తప్పనిసరిగా మిర్చి రైతులకు అండగా ఉంటుందని అధైర్యపడొద్దన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కడియాల తాండవ కష్ణ, కూరపాటి శ్రీనివాసరావు, గుత్తా అంకమ్మ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నీటి కుంటలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నీటి కుంటలను రైతులు సద్వినియోగం చేసుకోవా లని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట మండలంలోని గురువాయపాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో భాగంగా పశువుల కొరకు నీటి కుంటల ఏర్పాటుకు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఇప్పటికే రైతులు వ్యవసాయం చేసుకోవడం కోసం సేద్యపు నీటికుంట (ఫారం పాండ్) లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. పశువులకు వేసవి లో దాహం తీర్చుడానికి నీటి కుంటలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంట నే పల్లెలకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తున్నట్టు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేలా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ టివి కష్ణకుమారి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అమరావతి

మండలంలోని ఉంగుటూరులో లబ్ధి దారులకు పెన్షన్‌లను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి అర్హుడికి పెన్షన్ అందజేసి, వారి జీవనోత్సాహాన్ని మరింత పెంచ డమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. లబ్ధిదారు లందరూ ఆర్థిక భద్రతతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ రాజగోపాల్, ఎంపీడీవో పార్వతి, మండల పార్టీ అధ్యక్షులు మల్లాది విష్ణు, స్థానిక నాయకులు.

పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి జరిగే జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాని జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.కోటేశ్వరరావు రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాస రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) ఇచ్చిన పిలుపు మేరకు పల్నాడు జిల్లాలోని నరసరావు పేట పట్టణంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయసంఘం, ఫ్యాప్టో పక్షాన కోరుతున్నట్లు పేర్కొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి శాఖాహారం

ప్రజాశక్తి - మాచర్ల

శాఖాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం ఆనందం ఉంటుందని హైదరాబాద్ పిరమిడ్ గ్రాండ్ మాస్టర్ లక్ష్మీ అన్నారు. జగద్గు రువు బ్రహ్మర్షి పితామహ ప్రతీజి ఆశయ సాధనలో భాగంగా మాజీ ఆర్మీ అధికారి కె.పి సిద్ధంరాజు ఆధ్వర్యంలో మంగళవారం మహా కరుణ శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పిరమిడ్ మాస్టర్లు గాంధీ సతీష్ బాబు మాట్లాడుతూ సకల జీవరాశుల స్వేచ్ఛ స్వాతంత్రాలకై ర్యాలీ చేపట్టడం అభినందనీయమన్నారు. కోడిగుడ్డు, మాంసాహారం తినడం వల్ల 159 రకాల రోగాలు వస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించదని గుర్తుచేశారు. మానవులు ఆచరించవలసిన అత్యంత మహోన్నతమైన ధర్మం అహింస అన్నారు. మహా కరుణ శాఖాహార ర్యాలీ నెహ్రూ నగర్‌లోని ఎల్ఐసి బిల్డింగ్ నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన రహదారుల్లో నిర్వ హించారు. కార్యక్రమంలో గోపవరపు చలపతిరావు, మంజుల కృష్ణ పలు గ్రామాల పిరమిడ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌కెబీఆర్ కాలేజీలో రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చొరవతో గురువారం మాచర్ల పట్టణంలోని శ్రీకాసుబ్రహ్మానం దరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అమరరాజా కంపెనీ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో సుప్రసిద్ధ అమర రాజా కంపెనీ గ్రోత్ కారిడార్లో ఆపరేటర్లు, అప్రెంటీస్ షిప్ ట్రైనీ ఉద్యోగాల నిమిత్తం ఇంటర్వ్యూల నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కనీస విద్యార్హతలు టెన్త్, ఇంటర్, ఐటీఐ కలిగి వయో పరిమితి 16 నుంచి 30 సంవ త్సరాల గల వారు అర్హులు. ట్రైనింగ్‌లో స్టేఫండ్ రూ. 12, 000-15,000లు ఇస్తారని, ట్రైనింగ్ పీరియడ్ పూర్తి అయిన అనంతరం నెలకు రూ.22,000 వేతనం ఇస్తామని కంపెనీ ప్రతినిధులు చెప్పారు. సెలెక్టు అయిన వారు చిత్తూరు జిల్లా, నూనెగుండ్లపల్లి గ్రామంలోని అమర రాజా గ్రోత్ కారిడార్ ఉద్యోగం చేయాల్సి వుంటుందని, గురువారం ఉదయం 9 గంటలకు ఎస్‌కెబీఆర్ కళాశాలలో ప్రారంభమయ్యే జాబ్‌మేళాను మాచర్ల నియోజకవర్గ యువతీ యువకులకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కొరకు ప్రసాద్ 90000 06006, షాజీద్ 9542975992 నంబర్లను సంప్రదించాలని కోరారు.

సాగు చేస్తున్నా పట్టాలివ్వక.. సాయం అందక..

లంక భూముల రైతులు, ఉపాధి హామీ కూలీలు, కౌలురైతులు, డ్రెయినేజీ, ఇళ్ల స్థలాలు, పట్టాల సమస్యలపై సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - దుగ్గిరాల

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలని, లంక భూముల రైతులకు పట్టాలిచ్చి పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, రహదార్ల సదుపాయం కల్పించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం మంగళవారం ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ మండలంలో సిపిఎం నిర్వహించిన ప్రజాచైతన్య యాత్రల్లో ప్రజలు అనేక సమస్యలను విన్నవించారని చెప్పారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక దోమలు ఉధృతి పెరిగిందని, ఏళ్ల తరబడి ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయలేదని, లంక భూములు సాగుచేస్తున్న వారికి పట్టాలివ్వకపోవడంతో వారికి ప్రభుత్వం నుండి సాయం, రాయితీలు ఏమీ అందడం లేదని వివరించారు. ఇళ్లు, ఇళ్ల పట్టాలపై ఎన్నికల ముందు వాగ్దానం చేసిన కూటమి ఇప్పటికీ ఆ ఊసెత్తటం లేదని విమర్శించారు. అనేకమందికి ఉపాధి హామీ జాబ్ కార్డు లేకపోవటం వల్ల పనులు పొందలేకపోతున్నారని చెప్పారు. ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించి, కనీస వేతనం రూ.307 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎండల తీవ్రత నేపథ్యంలో రెండు పూటల పనిని ఆపేయాలన్నారు. కౌలుదారి చట్ట సవరణపై ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకోవాలని, భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, పంట రుణాలు మంజూరు చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి జె.బాలరాజు, నాయకులు వై.స్టాలిన్ మాట్లాడుతూ మంచికలపూడి, తుమ్మపూడి గ్రామాల్లో ప్రభుత్వ భూములు నివాసం ఉంటున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. కరెంటు బిల్లులు విపరీతంగా వస్తున్నాయన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయొద్దన్నారు. బెల్టుషాపులను ఎత్తేయాలని, కల్లుగీత కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరారు. అనంతరం ఆయా సమస్యలపై తహశీల్దార్ సునీతకు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు ఎం.నాగమల్లేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, చిరంజీవి, పాములు, శేషగిరి, డి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు, నాయకులు

కోర్టు తీర్పునే అమలు చేయండి..

119వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు న్యాయపరంగా రావాల్సిన బకాయిలు ఇవ్వాలనే డిమాండ్‌తో ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన దీక్షలు 119వ రోజుకు చేరాయి. దీక్షలో వై.రమాదేవి, ఎస్‌కె ఇమాంబి, ఇ.శారమ్మ, యు.రమణ, వి.విజయలక్ష్మి కూర్చున్నారు. మంగళవారం దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు, యూనియన్ నాయకులు కె.స్టీవెన్, కె.ఆదినారాయణ ప్రారంభించి మాట్లాడారు. 350 కుటుంబాలతో ముడిపడి ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులనే అమలు చేయాలని తాము కోరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వై.యెహోషువ, కె.హగ్గయ్య, ఆర్.ఇస్రాయిల్, ఎస్‌కె.సుభాని, బి.అంకయ్య, ఎమ్‌డి ఇస్మాయిల్, టి.దుర్గ భవాని, డి.సువర్చలాదేవి, వి.రిబ్కా, కె.అంకమ్మ, వి.లక్ష్మి, డి.రమణ పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్ట్, టిడిపి సీనియర్ నాయకులను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఉగాది పురస్కార గ్రహీతలకు సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి గుడ్ విల్ ముస్లిమ్ సంక్షేమ కమిటీ కార్యాలయంలో టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు ఆధ్వర్యంలో ప్రభుత్వంచే ఉగాది పురస్కారం పొందిన సీనియర్ జర్నలిస్ట్ అవ్వారు శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు ఎమ్‌డి ఇబ్రహీం, వెలగపాటి విలియంను టిడిపి నాయకులు మంగళవారం సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బైరబోయిన శ్రీనివాసరావు, మల్లెల నాగేశ్వరరావు, పొన్నగంటి చిన్నారావు, గోసాల, రాఘవ, గల్ఫ్ సుభాని, ఎమ్‌డి రఫీ, జమ్మల శ్రీనివాసరావు, వాకా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

20, 21 తేదీల్లో రజక వృత్తిదార్ల సంఘం రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి - తాడేపల్లి

ఈనెల 20,21 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నంలో జరుగుతున్న రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం తాడేపల్లిలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాడేపల్లి చిట్యాల ఐలమ్మ రజక కళ్యాణ మండపంలో పాగోలు శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి బొజ్జ సుబ్బారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రజక వృత్తి అంతరించిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. అనేక మంది వృత్తిదారులు అపార్ట్మెంట్ వాచ్మెన్ కం ఇస్త్రీ వృత్తిగా జీవనం సాగిస్తున్నారని చెప్పారు. రజక వృత్తిదార్ల అభ్యున్నతి, సంక్షేమం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం, ఉన్న నిధులను వేరే అవసరాలకు మళ్లించడం సరికాదన్నారు. వత్తిదారుల నుండి పన్నుల రూపంలో వచ్చిన నిధులు వృత్తిదారుల సంక్షేమానికి వినియోగించాలని కోరారు. పాగోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ రజక వృత్తిదారులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ హామీని అమలు చేయాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి వృత్తిదారుడికి పింఛను ఇవ్వాలని కోరారు. సమావేశంలో పి.శ్రీనివాసరావు, కె.యానాదిరావు, ఎం.నరసింహారావు, టి.సాంబశివరావు, కె.వీరాంజనేయులు, టి.ఆంజనేయ వరప్రసాద్, డి.వీరాంజనేయులు, కె.శ్రీనివాసరావు, బాబురావు, బాలకృష్ణ, రాము పాల్గొన్నారు.

ఉత్తమ లఘు చిత్రాలకు కెఎల్‌యు అవార్డులు

లఘు చిత్రాలు రూపొందించిన విద్యార్థులతో లలిత కళల విభాగాధిపతి డాక్టర్ సుభాష్ యలవర్తి, తదితరులు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో జరిగిన సినీఫిలియా 2025 జాతీయ స్థాయి ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించిన ఉత్తమ లఘు చిత్రాలకు మంగళవారం వర్శిటీలోని లలిత కళల విభాగంలోని స్టూడియోలో పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా లలిత కళల విభాగాధిపతి డాక్టర్ సుభాష్ యలవర్తి మాట్లాడుతూ ఫిలిం మేకింగ్, ఫొటోగ్రఫీ, ప్రొడక్షన్ డిజైన్‌లలో విద్యార్థుల ప్రతిభను చాటిచెప్పే వేదికగా వర్సిటీ నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఫిలిం ఫెస్టివల్‌కు దేశవ్యాప్తంగా విద్యార్థి చిత్ర నిర్మాతలు నైపుణ్యాలను ప్రదర్శించారని, అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని అవార్డులకు ఎంపిక చేశామని చెప్పారు. ఈ సందర్భంగా స్టూడెంట్ మ్యాగజైన్ క్యాన్వాస్-2025ను ఉద్యోగాల కల్పన డీన్ డాక్టర్ ఎన్‌బివి ప్రసాద్ విడుదల చేశారు. కార్యక్రమంలో వర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెం కట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌ఛార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

ముగిసిన సదస్సు

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో రెండ్రోజులపాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు మంగళవారం ముగిసింది. ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ బ్రెస్సియా ప్రతినిధి డాక్టర్ మోనుబైతా మాట్లాడుతూ పర్యావరణ హితమైన పరిజ్ఞానంతో భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని, సాంకేతిక పరిజ్ఞానంలో స్థిరమైన పురోగతులు సాధిస్తున్నట్లు చెప్పారు. బెంగళూరులోని ఇస్రో శాస్త్రవేత్తలు రాజా వి.ఎల్.ఎన్. శ్రీధర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించని పరిజ్ఞానంలో తాజా పురోగతులు భవిష్యత్ తరాలకు మేలు చేస్తాయని, పునరుత్పాదక శక్తి వనరులను మెరుగుపరచటం, వ్యర్థాలను, కాలుష్యాన్ని తగ్గించటం ద్వారా వాతావరణ తాపాన్ని నివారించడం వంటి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించటంలో ప్రాముఖ్యతను ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ బీటీపీ.మాధవ్, సలహాదారులు డాక్టర్ సంతోష్ వివరించారు. కెఎల్‌యు వైస్ ప్రిన్సిపాల్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సుమన్ మాలోజీ మాట్లాడుతూ సదస్సుకు చైనా, తైవాన్, ఇటలీ, ఇండియాలోని ఐఐటీ, ఐఐఐటీ, ఎన్ఐటీల నుంచి మొత్తం 176 మంది ప్రతినిధులు హాజరై ప్రసంగించినట్లు చెప్పారు. సదస్సులో పోస్టర్ ప్రదర్శనలు, సాంకేతిక చర్చలు, కెఎల్ యులోని నానో టెక్నాలజీ రీసెర్చ్ గ్రూప్, నానో మెటీరియల్స్, బయో సెన్సార్లు ప్రదర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలతో ఎంపిపి జబీన్ తదితరులు

ఉపాధి హామీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఉపాధి హామీ కూలీలకు అన్ని విధాలు అండగా నిలుస్తామని ఎంపిపి షేక్ జబీన్ అన్నారు. మండలంలోని చిలువూరులో ఉపాధి హామీ పనులను ఆమె మంగళవారం ప్రారంభించారు. చిలువూరు గ్రామ పరిధిలోని హైలైట్ ఛానల్లో పూడికతీత పనులు చేపట్టారు. మొత్తం 1500 మీటర్లు పూడిక తీత పనులు చేయనున్నట్లు చెప్పారు. మండల వ్యాప్తంగా 2025- 26 సంవత్సరానికి మూడు లక్షల పని దినాలు కల్పించనున్నట్లు ఎపిఒ మధుబాల తెలిపారు. మండలలో 11052 మంది జాబ్ కార్డులు కలిగి ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టి.సీతారామయ్య, వై.జయలక్ష్మి, శేషగిరి, ఏసుపాదం, పంచాయతీ కార్యదర్శి ఎం.శరత్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి : సిఐటియు

ప్రజాశక్తి- తాడేపల్లి

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం సమావేశం సుందరయ్య నగర్‌లోని బత్తుల రాజు భవన్లో మంగళవారం జరిగింది. సమావేశానికి నాయకులు బి.చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా పట్టణ కార్యదర్శి కె.బాబురావు మాట్లాడారు. ఎన్నికల్లో గెలిపిస్తే సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులందరూ ఐకమత్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సంక్షేమ బోర్డును సాధించుకోవాలన్నారు. సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షులు భుజంగరావు, వెంకటేష్, ప్రభు, శేషగిరిరావు, శివాజీ, శివ, ఖదీర్, బి.శ్రీను పాల్గొన్నారు.

పింఛన్లు అందజేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

కుంచనపల్లిలో పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కుంచనపల్లిలోని సచివాలయ సిబ్బంది, కూటమి నేతలు మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ అర్హతున్న ప్రతి ఒక్కరికీ పింఛను అందజేసి, వారి జీవనోత్సాహాన్ని మరింత పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జనసేన కుంచనపల్లి గ్రామ అధ్యక్షులు మేకల రాజా, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి బిరుదుగడ్డ రమేష్, దాశెట్టి అరుణ, కొలంటి మహేష్, కొవ్వూరి సురేష్, బొడ్డు మహేంద్ర, తోటకూర ప్రవీణ్, కోలాంటి మాణిక్యాలరావు పాల్గొన్నారు.

ఎడ్ల జతల యజమానులకు బహుమతులు ప్రదానం చేస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

రసవత్తరంగా ఎడ్ల పందేలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు పోటాపోటాగా సాగుతున్నాయి. బుధవారం పోటీలను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సందర్శించారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో నక్క ఆనంద బాబు కన్వీనర్‌గా పోటీలు పండగ తరహాలో ఉన్నాయని బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఇదిలా ఉండగా రెండు పళ్ల విభాగంలో నంద్యాల జిల్లా గడివేముల గ్రామానికి చెందిన పేరుమళ్ల సంజయ్ కుమార్ ఎడ్ల జతకు మొదటి బహుమతి రూ.30 వేలు సాధించగా పల్నాడు జిల్లా ఇసపాలెం ఈవిఆర్ బుల్స్ ఇట్టి వెంకట రామాంజనేయులు ఎడ్ల జత ద్వితీయ బహుమతి రూ.25 వేలు, పల్నాడు జిల్లా మాచాయపాలేనికి చెందిన గౌరు కార్తికేయ చెరుకూరి నాగేశ్వరరావు ఎడ్ల జతకు తృతీయ బహుమతి రూ.20 వేలు గెలుచుకున్నాయి. నాలుగు పళ్ల విభాగంలో బాపట్ల జిల్లా జె పంగలూరు గొట్టిపాటి రవికుమార్ యూత్ చిలుకూరి నాగేశ్వరరావు ఎడ్ల జత మొదటి బహుమతి రూ.40 వేలు, గుంటూరు జిల్లా కొల్లిపరకు చెందిన జిఎంఆర్ బుల్స్ గుదిబండి మాధవరెడ్డి అండ్ సన్స్ గుదిబండి శ్రీనివాస్‌రెడ్డికి ఎడ్ల జతకు ద్వితీయ బహుమతి రూ.30 వేలు, ఎన్టీఆర్ జిల్లా తుర్లపాడుకు చెందిన పోతూరినారాయణ ఎడ్ల జతకు తృతీయ బహుమతి రూ.25 వేలు దక్కించుకున్నాయి. ఆరు పళ్ల విభాగంలో పల్నాడు జిల్లా కేసనపల్లి గ్రామానికి చెందిన నెల్లూరి రామకోటయ్య ఎడ్ల జతకు ప్రధమ బహుమతి రూ.50 వేలు, సూర్యాపేట జిల్లా రామలక్ష్మీపురం ఎమ్మెల్యే నలమాద ఉత్తమ పద్మావతిరెడ్డి ఎడ్ల జతకు ద్వితీయ బహుమతి రూ.40 వేలు, ప్రకాశం జిల్లా ఆకివీడు సూరా పూజితారెడ్డి ఎడ్ల జత తృతీయ బహుమతి రూ.35 సాధించాయి. విజేతల ఎడ్ల జతల యజమానులకు మంత్రి రామానాయుడు బహుమతులు ప్రదానం చేయడంతోపాటు సత్కరించారు.

రైతుల్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

రకరకాల తెగుళ్ల సమస్యతో దిగుబడులు తగ్గి, సరైన ధరలు లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతుల్ని ప్రభుత్వాలు అన్ని రకాలుగా ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కోరారు. మంగళవారం బ్రాడీపేటలోని రైతు సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తెగుళ్లతో పంటలు దెబ్బతినగా, ఈ ప్రభుత్వంలో ధరల్లేక కుదేలవుతున్నారన్నారు. ఆరేళ్ల నుండి రైతులు తీవ్ర నష్టాలు చవి చూస్తున్నారని, పదేళ్లుగా శాస్త్రవేత్తలకు అంతుపట్టని వైరస్‌ల వల్ల అధికంగా మందులు వినియోగించాల్సి రావడంతో పెట్టుబడులు పెరిగాయని తెలిపారు. మిర్చి రైతులు ఎకరాకు రూ.3 లక్షలు ఖర్చు చేస్తుంటే రూ.2 లక్షలే తిరిగి వస్తుందన్నారు. రైతులు, సంఘాల పోరాట ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతుల్ని ఆదుకుంటామని ఆర్భాటం చేసి, చివరికి రూ.11,781 ధర నిర్ణయించటం దారుణమన్నారు. కనీసం రూ.20 వేలు ప్రకటిస్తేనే రైతు నిలబడగలుతాడని అన్నారు. ధరల స్థిరీకరణ నిధికి రూ.5 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా రూ.300 కోట్లే కేటాయించారని, ఈ నిధి పెంచాలని కోరారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఇస్తామన్న రూ.20 వేలు తక్షణమే ఇవ్వాలన్నారు. పాడి రైతులకు లీటర్‌కు రూ.10 బోనస్ ప్రకటించాలని కోరారు. కౌలు రైతులకు రక్షణ కల్పిస్తామని చెప్పి, ఇప్పటివరకు అతీ గతి లేదన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు మాట్లాడుతూ గుంటూరు ఛానల్ పొడిగింపునకు నిధులు కేటాయించటంలో సంఘం కృషి ఉందన్నారు. పెదవడ్లపూడి ఎత్తిపోతల పథకం సుదీర్ఘ పోరాటం, ఆందోళన ఫలితంగా పూర్తయ్యిందని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వి.భారతి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబి రెడ్డి, నాయకులు సిహెచ్.భాస్కరరావు, వై.అంజిరెడ్డి ఆదినారాయణ, గణేష్, సాంబశివరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కంచుమాటి అజయ్ కుమార్

జిజిహెచ్‌లో 24 గంటలూ ఆర్థోపెడిక్ ఓపీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రోడ్డు ప్రమాద బాధితుల కోసం ఆర్థోపెడిక్ విభాగం ఓపీని 24 గంటలూ నిర్వహిస్తామని గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ తెలిపారు. గుంటూరు మెడికల్ కాలేజ్ 1999 బ్యాచ్ విద్యార్థులు ఆర్థోపెడిక్ ఆపరేషన్ థియేటర్ రూ.లక్షన్నంతో పరికరాలను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటలు అందుబాటులో ఉండేలాగా ఆర్థోపెడిక్ ట్రామా ప్రత్యేకమైన ఆపరేషన్ థియేటర్‌ను సిద్ధం చేశామన్నారు. ఇది గురువారం నుండి అందుబాటులో ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో 99 బ్యాచ్ జిఎంసి స్టూడెంట్స్, ఆర్థోపెడిక్ ఫ్యాకల్టీ , విభాగధిపతి డాక్టర్ నారాయణరావు, మత్తు విభాగధిపతి డాక్టర్ పోలయ్య, ఎన్టీఆర్ వైద్య సేవ నోడల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ పాల్గొన్నారు

రేపటి నుండి పాలీసెట్ ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 30వ తేదీన జరగనున్న పాలీసెట్ 2025 పరీక్ష నేపథ్యంలో స్థానిక గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజిలో ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఉషారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నుండి శిక్షణా తరగతులు ప్రారంభం అవుతాయని, ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ అందిస్తున్నామని, 10వ తరగతి, సమానమైన పరీక్షలు ఉత్తీర్ణులైన వారు, ఈ సంవత్సరం పరీక్ష రాసిన విద్యార్థులు శిక్షణకు అర్హులని తెలిపారు. శిక్షణ కోసం నమోదు చేసుకున్న వారికి తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ఉచితంగా మెటీరియల్ అందచేస్తామని, ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పాలీసెట్ దరఖాస్తుకు సహాయ కేంద్రం...

పాలీసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కోసం కళాశాలలో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇక్కడి నుంచి ఉచితంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పదో తరగతి హాల్ టిక్కెట్, ఫోన్ నంబర్, పుట్టిన తేదీ, విద్యార్థి తండ్రి పేరు, పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటో, విద్యార్థి సంతకంతో రావాల్సి ఉంటుందని, పాలీసెట్ పరీక్ష కోసం ఓబిసి విద్యార్థులు రూ.400, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులు రూ.100 ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 15వ తేదీతో దరఖాస్తు గడువు ముగుస్తుందని, అదనపు సమాచారం కోసం 8019396933, 9490639632 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సిపిఎం కృషితో టిడ్కో గృహాల వద్ద పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

టిడ్కో గృహాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు అక్కడే పింఛన్లు పంపిణీకి చర్యలు తీసుకున్న అధికారులకు సిపిఎం నాయకులు ఎ.నికల్సన్ ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల గుంటూరు నగరంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాచైతన్య యాత్రల సందర్భంగా అడవితక్కెళ్లపాడు పరిధిలోని టిడ్కో గృహాల్లోని వారి సమస్యలపై ధర్నా చేసి, అధికారులకు వినతిపత్రం అందజేశారు. పింఛన్లు తీసుకోవటానికి టిడ్కో గహాల్లో నివాసం ఉంటున్న ప్రజలు గతంలో వారు నివాసం ఉన్న ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన అధికారులు మంగళవారం టిడ్కో గృహాల వద్ద క్యాంప్ ఏర్పాటు చేసి పింఛన్లు ఇచ్చారు. ఇతర సమస్యలైన రేషన్ బండి కూడా టిడ్కో గహాలకు వచ్చి అక్కడే రేషన్ ఇవ్వాలని, శుభ్రమైన తాగునీరు, పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని అధికారులకు నికల్సన్ విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న డి.లక్ష్మీనారాయణ

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ ఏప్రిల్ 24వ తేదీన మంత్రులకు సామూహిక రాయబారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం పాత గుంటూరు, సిఐటియు జిల్లా కార్యాలయంలో బి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిర్మాణరంగం పెరుగుతున్న కొద్దీ మరొకవైపు ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలను అరికట్టాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోకపోగా ఉన్న సంక్షేమ బోర్డును కూడా పునరుద్ధరించకపోవడం వల్ల ప్రమాదాలకు గురైన కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా భవన నిర్మాణ కార్మికులకు ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదని, పెండింగ్ క్లైంలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.శ్రీనివాస్‌రావు, బాబురావు, సహాయ కార్యదర్శి దీవెనరావు, ఎస్‌కె బాష, విమల్ పాల్గొన్నారు.

ఒంటిపూట బడులు అమలు చేయకుంటే చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒంటిపూట బడులను ప్రతి ఒక్కరూ అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం మార్చి 1 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశాలిచ్చినా జిల్లాలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు సదరు ఆదేశాలను బేఖాతరు చేస్తూ, తమ ఇష్టానుసారం పాఠశాలలను నిర్వహిస్తున్నట్లు పలు ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. అన్ని యాజమాన్యాల ప్రభుత్వ, ప్రైవేటు, సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ, ఐజిసిఎస్ఇ, ఐబి పాఠశాలలు అన్నీ ఉదయం 7.45 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మాత్రమే నిర్వహించాలని స్పష్టం చేశారు. దీనికి భిన్నంగా ఎవరు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆర్‌విఆర్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతి ఉద్యోగావకాశాన్నీ వినియోగించుకుంటూ, నిత్యం మారుతున్న టెక్నాలజీని అందింపుచ్చుకోవాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని అన్నారు. బ్యాంకింగ్ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో సేవలు అందిస్తున్న ఇఎస్‌ఎఫ్ ప్రాంగణ నియామకాల్లో 8 మంది ఆర్‌విఆర్ జెసి విద్యార్థులు ఉద్యోగావకాశాలు పొందారని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను మంగళవారం కళాశాల సిబ్బంది అభినందించారు. ఈ విద్యా సంవత్సరం ఇప్పటి వరకూ 761 మంది వివిధ విద్యాసంస్థల్లో ఉద్యోగావకాశాలు పొందారని కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. ఇఎస్‌ఎఫ్ ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు పొందిన వారు రూ.4.25 లక్షల వార్షిక వేతనం పొందుతారని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని కళాశాల డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, వివిధ విభాగాల డీన్లు అభినందించారు.

నేడు ఇంటెల్ హైస్కూల్‌లో జిల్లాస్థాయి క్రికెట్ ఎంపికలు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల ఇంటెల్ హైస్కూల్‌లో అండర్-19 జిల్లాస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ జట్టు ఎంపికలు బుధవారం నిర్వహిస్తామని జిల్లా మిస్‌బాల్ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రన్ను హుస్సేన్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 5, 6 తేదీల్లో పిడుగురాళ్లలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పుట్టిన తేదీ ధ్రువపత్రం, రూ.100 ఎంట్రీ ఫీజుతో హాజరవ్వాలని కోరారు. ఇతర వివరాల కోసం 9966122055 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.